అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 184 | 01-10-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00


2 లో..

### ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత,

# సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన చికిత, సాహిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి చికిత స్వర్ణ పతకాన్ని సాధించింది. మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో చికిత–సాహిల్ జోడీకి గోల్డ్ వరించింది. దీంతో ఒకేరోజు రెండు స్వర్ణాలు సాధించిన చికిత.. 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో సర్ణం సాధించిన పెద్దపల్లికి చెందిన చికిత ప్రతిభపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. చికిత విజయం తెలంగాణ క్రీడా చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.



### సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా

# ఉద్యోగులు పనిచేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

కరీంనగర్,

**పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. అపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు.**

ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.944 కోట్లతో పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. అందరి సహకారంతోనే ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. సహాయం కోసం వచ్చినవారిలో కుటుంబసభ్యులను చూడాలన్నారు. సమస్యలతో వచ్చిన పేదలకు వెంటనే పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను ముందు కార్యక్రమాలను ఎన్నికల సమయంలోనే రాజకీయం చేయాలన్నారు. ఎన్నికలు లేని సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



### ప్రధాని మోదీ, జ్ఞానేష్

## కుమార్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు!

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను ఉపయోగిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో పూర్తి చట్టపరమైన మినహాయింపు పొందుతున్న ఏకైక వ్యక్తి సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాత్రమేనని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.




### ఓటర్లకు ఊరట.. ఫారం-6పై

## ఈసీ కీలక నిర్ణయం

కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఓటర్లకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో ఫారం-6 ఆన్‌లైన్ దరఖాస్తుల నుంచి డిక్లరేషన్‌ను ఉపసంహరించుకుంది. తమ సాధారణ ఫారం-6ను సమర్పించాలని ఈసీ పేర్కొంది.

### అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ'

## మార్చ్.. సీఈసీపై ఇండియా కూటమి నిరసనలు..



ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘంతో కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు వారం రోజుల పాటు 'సేవ్ డెమోక్రసీ' మార్చ్ నిర్వహించనున్నట్లు కూటమి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది.



## ఫ్లైట్91 విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసర ల్యాండింగ్

వార్త 2లో

### 'గ్రామసభల నిర్ణయాలకు

# ప్రాధాన్యం'..

**వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష**

వీబీ జీ రామ్ జీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. ఎదీ--+ =ూవీ + అమలులో గ్రామ పంచాయతీల పాత్ర, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.





### 'సిరిసిల్లలో చేసిన అభివృద్ధిలో

## పదిశాతం చేయగలరా'..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు.



## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే.. భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఈ రోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన చికిత, సాహిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి చికిత స్వర్ణ పతకాన్ని సాధించింది. మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో చికిత–సాహిల్ జోడీకి గోల్డ్ వరించింది. దీంతో ఒకేరోజు రెండు స్వర్ణాలు సాధించిన చికిత.. 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో సర్ణం సాధించిన పెద్దపల్లికి చెందిన చికిత ప్రతిభపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. చికిత విజయం తెలంగాణ క్రీడా చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. చికిత పట్టుదల క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఆసియా క్రీడలు 2026లో కాంపౌండ్ ఆర్చరీలో మిక్స్‌డ్ టీమ్ విభాగంలో చికిత, సాహిద్ జోడి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుంది. ఈరోజు(బుధవారం) జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన పార్క్ జంగ్యాన్, చోయ్ యోంగ్‌హీ జోడీని షూట్‌ఆఫ్‌లో ఓడించి చికిత, సాహిల్ జోడి స్వర్ణం సాధించింది. ఫైనల్‌లో 157–157తో సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు షూట్‌ఆఫ్ నిర్వహించారు. ఈ సమయంలో చికిత, సాహిల్ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా బుల్స్‌ఐని కొట్టడంతో భారత్ ఖాతాలోకి మరో పసిడి వచ్చి చేరింది.

# అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్.. సీఈసీపై ఇండియా కూటమి నిరసనలు..

ఇంటర్నెట్ డెస్క్:

ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘంతో కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు వారం రోజుల పాటు 'సేవ్ డెమోక్రసీ' మార్చ్ నిర్వహించనున్నట్లు కూటమి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అక్టోబర్ 6న కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పాదయాత్ర చేపట్టబోతున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి తమ నిరసన గురించి వివరిస్తామని చెప్పారు. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లను వినియోగించాలని కూటమి నేతలు డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ఇండియా బ్లాక్ నాయకులు వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్ష పడేలా చూడాలని ఇండియా కూటమి నాయకులందరూ కోరుకుంటున్నట్టు తెలిపారు. 'వారు ఎంత పెద్ద వారైనా, ఎంత ఉన్నతాధికారులైనా.. వారి కంటే భారత ప్రజాస్వామ్యం గొప్పది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ, జ్ఞానేష్ కుమార్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు!

ఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను ఉపయోగిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో పూర్తి చట్టపరమైన మినహాయింపు పొందుతున్న ఏకైక వ్యక్తి సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాత్రమేనని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.మరోవైపు,కూటమి సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. జజుజ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ా×=) వల్ల దాదాపు 13.3 కోట్ల మంది ఓటర్లు ఓటుహక్కు కోల్పోయారని, ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతమని ఖర్గే ఆరోపించారు. ఈ ప్రక్రియను రద్దు చేసి పాత ఓటర్ల జాబితానే కొనసాగించాలని కోరారు. కూటమి సమావేశానికి కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ, ఎన్సీపీ, శివసేన (యుబీటీ), ఆర్‌జేడీ, సీపీఐ, సీపీఎం, జెఎంఎం తదితర 19 ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఓటర్లకు ఊరట.. ఫారం-6పై ఈసీ కీలక నిర్ణయం

ఇంటర్నెట్ డెస్క్:

కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఓటర్లకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో ఫారం–6 ఆన్‌లైన్ దరఖాస్తుల నుంచి 'హ×= డిక్లరేషన్'ను ఉపసంహరించుకుంది. ఇప్పటికే సర్ ప్రక్రియ పూర్తైన రాష్ట్రాల్లో ఓటర్లుగా తమ పేరును కొత్తగా నమోదు చేసుకోదలిచిన వారు సాధారణ ఫారం–6ను సమర్పించాలని ఈసీ పేర్కొంది. మునునటి సర్ ప్రక్రియలోని తల్లిదండ్రులు, తాతల వివరాలను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దీంతో, తల్లిదండ్రుల పాత డేటాతో సంబంధం లేకుండా ఇకపై కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం యువతకు లభించింది. ప్రక్రియ కొనసాగుతున్న ప్రాంతాల్లో మాత్రం కొత్తగా పేర్ల నమోదు కోసం యువ ఓటర్లు తమ తల్లిదండ్రులకు సంబంధించి మునుపటి సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే, అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే యువ ఓటర్లు ఈ వివరాలను ఇవ్వాల్సి ఉంటుందని ఈసీ స్పష్టత ఇచ్చింది. సర్ ప్రక్రియలో ఓటుకు దూరమైన వారు కూడా ఇదే అదనపు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఫారం–6 లో ఎలాంటి మార్పులు చేయలేదని వివరించింది.

## అసలేమిటీ వివాదం

ఫారం–6లో మార్పుల విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఫారం–6 ద్వారా కొత్తగా ఓటర్లుగా నమోదు కాదలిచిన వారు మునుపటి సర్ ప్రక్రియలోని తమ తల్లిదండ్రుల వివరాలను కూడా జత చేయాలని ఈసీ కోరడంపై ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషి అభ్యంతరాలు చెప్పినట్టు తెలిసింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్–1960కి మార్పులు చేయకుండా ఫారం–6లోమార్పులు సాధ్యం కాదని ఈసీలు పేర్కొన్నట్టు సమాచారం.అయితే, ఫారం–6లో కొత్తగా ఎలాంటి మార్పులు చేయలేదని ఈసీ ఆ తరువాత ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. అదనపు డిక్లరేషన్‌గా మాత్రమే సర్ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పినట్టు పేర్కొంది. ఏకాభిప్రాయంతోనే ఈ నిబంధన రూపొందించినట్టు తెలిపింది. సర్ ప్రక్రియ ముగిసిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్ కూడా అవసరం లేదని తాజాగా తెలిపింది.

# 'పీఎమ్ ధార'పథకానికి ఆమోదం

## దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాని ఊతం.. రూ.1,86,405 కోట్ల నిధులు



ఢిల్లీ,

దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఇవాళ ఢిల్లీలో సమావేశమైన కేంద్ర క్యాబినెట్ 'పీఎమ్ ధార'పథకానికి ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ. 1,86,405 కోట్ల నిధులు కేటాయించారు. వ్యవసాయం, పట్టణ రవాణా రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కేంద్ర మంత్రి మండలి రూ. 2,79,157 కోట్ల (సుమారు రూ. 2.79 లక్షల కోట్లు) విలువైన మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.

రబీ పంటలకు సవరించిన మద్దతు ధరలు

రబీ మార్కెటింగ్ సీజన్ 2027–28కి గానూ ఆరు ప్రధాన రబీ పంటలకు కనీస మద్దతు ధరలను (మీ్సా) పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా రైతులకు దాదాపు రూ. 90,962 కోట్ల లబ్ధి చేకూరనుంది.

పంటల వారీగా కొత్త మీ్సా ధరలు (క్వింటాలుకు)

గోధుమలు రూ. 2,610 (గతంలో రూ. 2,585 --- రూ. 25 పెంపు)

బార్లీ రూ. 2,286 (రూ. 136 పెంపు)

శనగలు రూ. 5,958 (రూ. 83 పెంపు)

మసూర్ పప్పు రూ. 7,390 (రూ. 390 పెంపు)

ఆవాలు/రైప్ సీడ్ రూ. 6,613 (రూ. 413 పెంపు)

కుసుమలు రూ. 7,215 (అత్యధికంగా రూ. 675 పెంపు)

తృణధాన్యాల కంటే నూనెగింజలు, పప్పుధాన్యాలకు ఎక్కువ మద్దతు ధరలు ప్రకటించి రైతులకు పంట మార్పిడి వైపు ప్రోత్సాహం అందించడం ఈ నిర్ణయం యొక్క ముఖ్య ఉద్దేశం.

'పీఎమ్ ధార'-- రూ. 1,86,405 కోట్లు

దేశంలో పునరుత్పాదక ఇంధన వ్యాప్తిని వేగవంతం చేసేందుకుపథకానికి కేబినెట్ రూ. 1,86,405 కోట్లు కేటాయించింది.గ్రీన్ ఎనర్జీ కారిడార్ ద్వారా 135 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని గ్రిడ్‌కు అనుసంధానించడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా 50 +ఔస్త్ర సామర్థ్యంగల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీజుూా) ఏర్పాటు చేయడం ఈ పథకం లక్ష్యం.

ఢిల్లీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ -- రూ. 1,790 కోట్లు

దేశ రాజధాని ఢిల్లీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (×మీా) కోసం రూ. 1,790 కోట్లు కేటాయించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), స్మార్ట్ సిగ్నల్స్ ద్వారా ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో రవాణా రద్దీని తగ్గించి రోడ్డు భద్రతను పెంచనున్నారు.

# 'గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం'..

## వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్,

వీబీ జీ రామ్ జీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. ఎదీ--+ =ూవీ + అమలులో గ్రామ పంచాయతీల పాత్ర, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనానికి పెద్దపీట అని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి, ఎదీ--+ =ూవీ + అమలును మరింత పటిష్ఠం చేయాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 12 వేల మందికిపైగా సర్పంచులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లై91 విమానంలో సాంకేతిక లోపం.. అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్,

ఫ్లై91 ఎయిర్‌లైన్స్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో వెంటనే ఈ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. శంషాబాద్ నుంచి విజయవాడకు ఫ్లై91 ఎయిర్‌లైన్స్ వెళు ్తంది. టేకాఫ్ అయిన కాసేపటికే ఈ లోపాన్ని పైలట్ గుర్తించారు. వెంటనే ఏటీసీకి సమాచారాన్ని పైలట్ అందజేశారు. ఈ క్రమంలో విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# 'సిరిసిల్లలో చేసిన అభివృద్ధిలో పదిశాతం చేయగలరా'..

## సీఎం రేవంత్‌కు పాడి కౌశిక్ సవాల్

హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కట్టిన వాటికి రేవంత్ రిబ్బన్ కట్ చేస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ కలెక్టరేట్ కేసీఆర్ ఆనవాళ్లు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని.. ఆయన కట్టినవే ప్రారంభిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ తల్లిని నిలబెట్టారని ఎమ్మెల్యే అన్నారు. రెండు సంవత్సరాల్లో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తల్లిని ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు పంపుతామన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభకు జనం రావడం లేదని అన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి చూడాలన్నారు. సిరిసిల్ల అభివృద్ధిలో పదిశాతం కొడంగల్‌లో చేసి చూపెట్టాలని సవాల్ విసిరారు. రేవంత్ సొంత గ్రామంలో కరెంట్ ఇవ్వడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

# సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే.. భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్

ఢిల్లీ,

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఈ రోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.'భగవంతుడు ఉండేదే లోక కల్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు కూడా ప్రధాని మోదీని ఎంతగానో ప్రశంసిస్తున్నారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.

# కొలిక్కి వచ్చిన వివేకా కేసు

హైదరాబాద్,

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో రోజుకో కొత్త మలుపు చోటుచేసుకుంటోంది. ఈ కేసులో ఏ2గా ఉన్న కీలక నిందితుడు సునీల్ యాదవ్ సంచలన కామెంట్లతో విచారణాధికారులతో పాటు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు, వెనుక ఉన్న కుట్ర కోణాలను తాను ఈడీ అధికారులతో పాటు బయటి ప్రపంచానికి కూడా వెల్లడిస్తున్నారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, లాభపడిన వ్యక్తుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ కేసు తీవ్రతను మరో స్థాయికి తీసుకెళ్లాయి.వివేకా హత్య ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లాభపడింది మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన భార్య వైఎస్ భారతి, అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాత్రమేనని సునీల్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. అసలు సూత్రధారులను పక్కనపెట్టి తమ వంటి వారిని వేధించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, విచారణ పారదర్శకంగా జరగాలంటే జగన్ , భారతిలను కూడా సీబీఐ, ఈడీ అధికారులు తక్షణమే విచారించాలని ఆయన బహిరంగంగా డిమాండ్ చేశారు. ఇప్పటికే అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం కంటే, కుట్రలో చురుగ్గా పాల్గొన్న సునీల్ యాదవ్ ఇలా తెగించి మాట్లాడటం కేసు గమనాన్ని మార్చేలా ఉంది.సునీల్ యాదవ్ చేసిన ఈ ఆరోపణలు దర్యాప్తు సంస్థల పనితీరుపై కూడా పలు అనుమానాలను, ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి. హత్య జరిగిన సమయం నుంచి నేటి వరకు లభ్యమైన ఆధారాలు, సాక్ష్యాలు ఒక వైపు వేళ్లు చూపిస్తున్నప్పటికీ.. దర్యాప్తు సంస్థలకు ఈ ప్రాథమిక అనుమానాలు ఎందుకు రావడం లేదనే చర్చ నడుస్తోంది. కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కీలక వ్యక్తుల సమీపానికి కూడా సీబీఐ అధికారులు వెళ్లేందుకు ఎందుకు సంకోచిస్తున్నారనే ప్రశ్నలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.దస్తగిరి, సునీల్ యాదవ్ కేవలం హత్యలో భాగం అయిన వారు. డబ్బుల కోసం ఆ పని చేసిన వారు. కానీ అసలు సూత్రధారులు , హత్యకు కారణమైన పెద్ద తలకాయలను విచారించకుండా, కేవలం క్షేత్రస్థాయిలో ఉన్న వారిపైనే దృష్టి సారిస్తే ఈ కేసు చిక్కుముడి ఎలా వీడుతుందనేది యక్షప్రశ్నగా మారింది. గత కొన్నేళ్లుగా సాగుతున్న ఈ హైప్రొఫైల్ హత్య కేసులో దస్తగిరి తరహాలోనే మరొక కీలక నిందితుడు బయటపడి నేరుగా మాజీ సీఎం కుటుంబాన్నే నిలదీయడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. సునీల్ యాదవ్ లేవనెత్తిన ఈ డిమాండ్లపై సీబీఐ, ఈడీ అధికారులు ఏ రకంగా స్పందిస్తారో, విచారణ ప్రక్రియను ఏ మలుపు తిప్పుతారో వేచి చూడాల్సి ఉంది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# తెరపైకి సూట్ కేసు పార్టీలు

ఇప్పటి వరకు సూట్ కేసు కంపెనీలనే చూశాము... ఇప్పుడు సూట్ కేసు పార్టీలు కూడా వచ్చేవాయి..కాగితాలకే పరిమితమైన కొన్ని పార్టీలకు విరాళాల రూపంలో వందల కోట్ల నిధులు అందుతున్న విషయం మూడు వారాల కిందట వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సీఐడీ క్రైమ్ పోలీసులు తాజాగా ఇటువంటి పార్టీలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గుజరాత్‌లోని ఆరు చిన్న పార్టీలు 2023–24లో 1700 కోట్ల రూపాయల విరాళాలు అందుకున్నట్టు పరిశోధనలో తేలింది. ఈ మొత్తం బీజేపీ మినహా అన్ని జాతీయ పార్టీల మొత్తం ఆదాయానికి కంటే ఎక్కువ. భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని 173 సెక్షన్ ప్రకారం ఈ రాజకీయ పార్టీలపై కేసులు నమోదు చేశారు. ఆదాయపు పన్ను శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఆరు పార్టీల్లో కనీసం మూడింటిపై పోలీసు కేసులు నమోదు అయ్యాయి. భారతీయ నేషనల్ జనతా దళ్, గరీబ్ కల్యాణ్ పార్టీ, స్వతంత్ర అభివ్యక్తి పార్టీలపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. స్థానిక గుజరాతీ వార్తా పత్రికల ప్రకారం సత్యవాది రక్షక్ పార్టీ అనే నాల్గో పార్టీపై కూడా ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయ్యింది. అయితే దీనికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ వద్ద లేకపోవడంతో నిర్ధరించలేకపోతోంది.'ఈ కేసులో రెండు పార్టీలు అహ్మదాబాద్‌కు చెందినవికాగా, మరొకటి గాంధీనగర్‌కు చెందింది' అని గాంధీనగర్ సీఐడీ క్రైమ్ విభాగం అధికారి ఒకరు చెప్పారు. ఈ కేసులో అరెస్టులు ఏమైనా జరిగాయా అని అడగగా, ' ఇప్పటి వరకు ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు, దర్యాప్తు కొనసాగుతోంది' అని చెప్పారు. గాంధీనగర్ కేంద్రంగా నడుస్తున్న భారతీయ నేషనల్ జనతా దళ్, దానితో సంబంధం ఉన్న నలుగురిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసింది. ఈ పార్టీ 2019–20 నుంచి 2024–26 వరకు 1,143 కోట్ల నిధులు అక్రమ పద్ధతిలో స్వీకరించిందని, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు అభియోగాలు మోపారు. "నిందితులంతా కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి వాటినే అసలైన పత్రాలుగా పేర్కొంటూ తప్పుడు విరాళాల నివేదికలను(ఫారం 24ఏ) ఎన్నికల సంఘానికి సమర్పించారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్లరూపాయల నష్టం వాటిల్లిందని" ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడించారు. "ఈ కేసులో నిందితులు కుట్రపూరితంగా బోగస్ విరాళాలు చూపించి మోసానికి పాల్పడ్డారని ప్రాథమిక విచారణలో తేలింది. పన్నులు ఎగవేసే లక్ష్యంతో కమిషన్ ఏజెంట్ల ద్వారా నిధులు సేకరించి ఆర్టీజీఎస్ బ్యాంకింగ్ ఛానల్ ద్వారా ఐదు బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది""విరాళ దాతలకు నకిలీ డొనేషన్ స్లిప్స్, డబ్బులు డిపాజిట్ చేసినట్టు నకిలీ రసీదులు నిందితులు అందజేసేవారు. దీంతో ఆ దాతలకు ఆదాయపు పన్ను చట్టంలోని 80జీజీబీ, 80జీజీసీ కింద తప్పుడు మార్గంలో వంద శాతం పన్ను మినహాయింపును పొందే అవకాశం లభించేది" అని పోలీసులు తెలిపారు. బీఎన్‌జేడీ జాతీయ అధ్యక్షుడు గజేరాతో పరిశోధనలో భాగంగా మాట్లాడినప్పుడు తాము ఏ తప్పు చేయడం లేదని చెప్పారు.'పార్టీ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవడానికి లేదు. డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎటు వెళ్తున్నాయో ఆదాయపు పన్ను శాఖకు తెలుస్తుంది' అని పేర్కొన్నారు. స్వతంత్ర అభివ్యక్తి పార్టీ 2023–2025 మధ్య 519 కోట్ల రూపాయల మోసానికి పాల్పడినట్టు పై ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి, అవే అసలైనవిగా భారత ఎన్నికల సంఘానికి నివేదికలను సమర్పించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 150 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఆ పార్టీకి వచ్చిన మొత్తం నిధుల్లో ఇది 30 శాతానికి సమానం. దీంతో ఆ పార్టీపై, ఆపార్టీతో కలిసి పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసం, విశ్వాస ఘాతుకానికి పాల్పడిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అహ్మదాబాద్‌లోని నరోదా ప్రాంతంలో మహవీర్ నగర్ కల్యాణ్ మిల్‌కు ఎదురుగా ఉన్న షాప్ నెంబర్ 2లో స్వతంత్ర అభివ్యక్తి పార్టీ కార్యాలయం ఉంది. స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి చెందిన పన్ను సలహాదారుడు మెహుల్ కుమార్ మహేష్ కుమార్ ఖాత్రీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్ర పర్షోత్తం తివారీ, చార్టర్డ్ అకౌంటెంట్ మయూర్ సింగ్ రాథోడ్‌తోపాటు ఇతర కార్యనిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విరాళాలు తిరిగి ఇచ్చినట్టు చెప్పుకుంటున్న మెహుల్‌కుమార్ మహేష్‌కుమార్ ఖాత్రి మొబైల్ ఫోన్, ల్యాప్‌ట్యాప్‌లో విరాళాలు ఇచ్చిన రాజకీయ నాయకుల పేర్లు లభించినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఈ జాబితాలో స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి లభించిన నకిలీ విరాళాల వివరాలు ఉన్నాయి. ప్రాథమిక దర్యాప్తులో నిందితుల నుంచి తీసుకున్న వాంగ్మూలాల ద్వారా అతిపెద్ద, వ్యవస్థాగత రాజకీయ విరాళాల కుంభకోణం బయటపడింది" అని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఈ స్వతంత్ర అభివ్యక్తి పార్టీ దేశంలోని వివిధ పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్కు లేదా బ్యాంకింగ్ బదిలీ ద్వారా రాజకీయ విరాళాలను స్వీకరించింది. ఈ విరాళాల ఆధారంగా సెక్షన్ 80 జీజీబీ ప్రకారం చాలా మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో పన్ను మినహాయింపు పొందారు. 8 నుంచి 9 శాతం కమిషన్‌గా తీసుకున్న తర్వాత మిగతా సొమ్మును క్యాష్ రూపంలో విరాళం ఇచ్చిన వారికి అందజేస్తారు." అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు లేవని, కేవలం కమిషన్ల కోసం, తప్పుడు లెక్కల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు స్వతంత్ర అభివ్యక్తి పార్టీ అధ్యక్షుడు సురేంద్ర తివారీ వాంగ్మూలం ఇచ్చినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. సురేంద్ర తివారీ నేతృత్వంలోని పార్టీ 2023–24లో 219 కోట్ల రూపాయలను విరాళాల రూపంలో స్వీకరించారు. పార్టీకి వచ్చిన విరాళాల గురించి తనకు తెలియదని, సీఏ, మయూర్ సింగ్ తనను తప్పుదారి పట్టించారని సురేంద్ర తివారీ చెప్పారు. ఈ ఆరోపణలను మయూర్ సింగ్ ఖండించారు. తాను ఏ పార్టీనీ నడపడం లేదని, వివిధ పార్టీలకు ఎన్నికల సంఘం వద్ద ట్యాక్స్ ఫైలింగ్ మాత్రమే చేస్తున్నట్టు చెప్పారు. అందులో న్యూ ఇండియన్ యునైటెడ్ పార్టీ కూడా ఉందని పేర్కొన్నారు.'అంతా ఒకేరకమైన మనుషులే, మీకు అర్థమవుతోంది కదా, ఇక్కడ పార్టీలు ఇళ్లలోనే నడుస్తాయి'అని ఆయన అన్నారు. స్వతంత్ర అభివ్యక్తి పార్టీసహా సురేంద్ర తివారీ, మయూర్ సింగ్, మెహుల్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. గరీబ్ కల్యాణ్ పార్టీ, అందులో పని చేస్తున్న 8 మందిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు పెట్టింది. ఈ పార్టీ అహ్మదాబాద్‌లోని నానా చిలోదా ప్రాంతం ఉన్న శ్రీనాథ్ షాపింగ్ సెంటర్ ఏ–203లో నడుస్తోంది. ఈ పార్టీ 2022– 2026 మధ్య 206 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నిధులు స్వీకరించి అక్రమాలకు పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. దీని వల్ల కూడా ప్రభుత్వ ఖజానాకు 62 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నష్టం వాటిల్లింది. ఇది ఆ పార్టీ స్వీకరించిన మొత్తం నిధుల్లో 30 శాతం. దీంతో ఆ పార్టీ, ఆ పార్టీలో పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసానికి పాల్పడారనే కేసు నమోదు అయ్యింది. గరీబ్ కల్యాణ్ పార్టీ అక్రమ విరాళాలు స్వీకరించించినట్టు సేకరించిన గణాంక సమాచారం ఆధారంగా ఆదాయపు పన్ను శాఖ ఆ పార్టీ కార్యాలయంలో తనిఖీలు చేసింది. దీని ఆధారంగా లభించిన ఆధారాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. "ప్రాథమిక దర్యాప్తు, నిందితులు వాంగ్మూలాల ఆధారంగా ఇది భారీ, వ్యవస్థీకృతమైన నకిలీ విరాళాల కుంభకోణమని చెప్పవచ్చు. ఈ కుంభకోణంలో భాగంగా దేశంలోనే అధిక పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్స్, బ్యాంక్ ఛానల్స్ ద్వారా రాజకీయ విరాళాలు స్వీకరించారు. ఈ విరాళాల ఆధారంగా పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80జీజీబీ ప్రకారం అక్రమమార్గంలో పన్ను మినహాయింపులు పొందారు. ఆ తర్వాత, ఆ నిధులు దశలవారీగా రెండు నకిలీ కంపెనీలకు (మెస్సర్స్ కృష్ణ ఎంటర్‌ప్రైజెస్, మెస్సర్స్ జలరామ్ ఎంటర్‌ప్రైజెస్) బదిలీ అయ్యాయి. చివరిగా ఆ నిధుల నుంచి 5 నుంచి 7 కమిషన్ మినహాయించుకున్నారు. మిగతా సొమ్మును దాతలకు క్యాష్ రూపంలో ఇచ్చేశారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి కార్యకలాపాలు లేకపోయినా కేవలం నకిలీ ఎంట్రీలు, కమిషన్ల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నీరజ్ క్షత్రియ, కోశాధికారి ధీరజ్ క్షత్రియ అంగీకరించారని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. "దేశవ్యాప్తంగా వివిధ పన్ను చెల్లింపుదారుల నుంచి చెక్స్ లేదా ఆర్టీజీఎస్ ద్వారా విరాళాలు వచ్చాయి. దీని కోసం వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. వీటి ఆధారంగా పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో 100 శాతం మినహాయింపును క్లెయిమ్ చేసుకోగలిగారు. ఇది పన్ను ఎగువేతకు వీలు కలిగింది. గరీబ్ కల్యాణ్ పార్టీ చెల్లుబాటు అయ్యే వోచర్లు, బిల్లులు, ఖాతాలు నిర్వహించడం లేదని విచారణలో తేలింది" అని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. ఈ పార్టీ 2023–24 మధ్య 138 కోట్ల విలువైన విరాళాలు స్వీకరించింది. ఇప్పుడు నీరజ్ కుమార్, ఆయన సోదరుడు ధీరజ్ కుమార్ సహా ఆరుగురిపై కేసు నమోదు అయ్యింది.

# మాదకద్రవ్యాల లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి.. కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి:



బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, (నార్కో కోఆర్డినేషన్ కమిటీ (చీజూ=ణ) ) మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ దేవసహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తదితరులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో డ్రగ్స్ అక్రమ రవాణా పరిస్థితులు, మాదకద్రవ్యాల అక్రమ సాగు, ముఖ్యంగా గంజాయి మరియు ఇతర మాదక పంటల సాగును గుర్తించి అరికట్టేందుకు చేపడుతున్న చర్యలు, అలాగే అంతర్రాష్ట్ర డ్రగ్స్ కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నారు. సంబంధిత కేసుల దర్యాప్తు స్థితి, అక్రమ రవాణా నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, మాదక పంటల నిర్మూలన, అంతర్రాష్ట్ర సమన్వయం తదితర అంశాలను సమావేశంలో కమిటీ సభ్యులు మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, రవాణాను అరికట్టేందుకు సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే యాంటీడ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలకు 100 అడుగుల పరిధిలో గుట్కా, సిగరెట్లు, మత్తు పదార్థాలు విక్రయించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల పరిసరాల్లోని పాన్ షాపులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, యువత డ్రగ్స్ బారిన పడకుండా అవసరమైన చర్యలను మరింత పటిష్టంగా చేపట్టాలని సమావేశంలో చర్చించారు. మాదకద్రవ్యాల లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతోందన్నారు. గంజాయి రవాణాను గుర్తించి, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే గంజాయి రవాణా, వినియోగాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండేలా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలతో పాటు నియంత్రణ చర్యలను వేగవంతం చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని, వాటి నివారణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో పోలీస్, అటవీ, విద్య, వైద్య ఆరోగ్య, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ, డ్రగ్స్ కంట్రోల్, ఎక్సైజ్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి**

**డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి**

**25 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులను గుర్తించి నమోదు చేయాలి**

**ఫారం–18ను పట్టభద్రత ధృవీకరణ పత్రంతో సమర్పించి ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**గతంలో 84 వేల మంది నమోదు కాగా, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను నమోదు చేయడమే లక్ష్యం**

**పెండింగ్‌లో ఉన్న ఫారం–6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు, జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో 1,75,858 అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు గుర్తించగా, వారిలో 1,69,802 మందికి నోటీసులు అందజేశామని, 1,36,208 మంది ఓటర్ల హియరింగ్ పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 5,460 ఫారం–6, 1,172 ఫారం–7 దరఖాస్తులు, 9,087 ఫారం–8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అభ్యంతరాల సమర్పణకు అక్టోబర్ 7 చివరి తేదీ అని, నవంబర్ 5 వరకు నోటీసుల ప్రక్రియ, అభ్యంతరాల పరిష్కారం అనంతరం నవంబర్ 9న తుది ఎస్ఐఆర్ జాబితా ప్రచురించే ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

**ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి**

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతి ఎన్నికల సమయంలో పట్టభద్రులు తప్పనిసరిగా తాజాగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తేది: 31-10-2023 నాటికి పట్టభద్రులైన అర్హులు, 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని రూపొందించే ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం–18ను పట్టభద్రత ధ్రువీకరణ పత్రంతో సంబంధిత ఈఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**2 లక్షల మంది పట్టభద్రుల నమోదు లక్ష్యం:**

గతంలో ఖమ్మం జిల్లాలో సుమారు 84 వేల మంది పట్టభద్రులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యారని, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహించి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పోస్టర్లు, అవగాహన వీడియోలు రూపొందించి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు:**

జిల్లాలోని ప్రతి డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలలో ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించి కళాశాల నుండి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారి వివరాలు తీసుకొని, అర్హులైన పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో మొత్తం ఓటర్ల జాబితాను పరిశీలించి, 25 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులైన వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.

**ఎమ్మెల్సీ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలి:**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓటు తదితర అంశాలపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలి, ప్రాధాన్యతా ఓటు విధానం ఎలా ఉంటుంది అనే అంశాలపై అవసరమైన అవగాహన వీడియోలను రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని ఓటరు జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుందని



తెలిపారు. ఓటర్ జాబితా నమోదు నోటిఫికేషన్ 28-09-2026న, మొదటి పునఃప్రచురణ 15-10-2026న, రెండో పునఃప్రచురణ 25-10-2026న జరుగుతుందని తెలిపారు. ఫారం–18 దరఖాస్తుల స్వీకరణకు 06-11-2026 చివరి తేదీ అని పేర్కొన్నారు.

డ్రాఫ్ట్ ఓటరు జాబితా ముద్రణ 20-11-2026 నాటికి పూర్తి చేసి, 25-11-2026న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలను 25-11-2026 నుంచి 10-12-2026 వరకు స్వీకరిస్తామని, వాటిని 25-12-2026 లోపు పరిష్కరించి, 30-12-2026న తుది ఓటరు జాబితాను ప్రచురించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్‌డీసీ సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీఆర్ ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సీపీఎం పార్టీ ప్రతినిధులు డి. తిరుపతి రావు, ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధులు అన్నెం గోపాల్ రావు, జి. సూర్యనారాయణ, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె శస్త్రచికిత్స అనంతరం గాదె మాధవ రెడ్డి ని పరామర్శించిన. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం వెంకటేశ్వర కాలనీ మొదటి వీధిలో నివాసం ఉంటున్న ప్రముఖ సంఘ సేవకులు పట్టణ ప్రముఖులు గాదె మాధవ రెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో గుండె శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి తిరిగి వచ్చిన విషయంతెలుసుకున్న భద్రాచలంనియోజకవర్గశాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం పూర్తిగా కోలుకునే వరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పరిపూర్ణమైన ఆరోగ్యం తర్వాత ప్రజల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని చేయటానికి ఆ భగవంతుడు పూర్తిగా అనుగ్రహించాలని అప్పటివరకు తగిన విశ్రాంతి తీసుకుని టైం కు మందులు వేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, చేగొండి శ్రీనివాస్, యూత్ నాయకులు మాచినేని భాను గాడి విజయ్. తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





# అదరగొట్టిన భారత మహిళలు.. రిలేలో భారత్‌కు స్వర్ణం

ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో స్వర్ణం లభించింది. మంగళవారం జరిగిన మహిళల రిలేలో భారత బృందం పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల 4ఇ400 రిలేలో భారత్‌కు పసిడి పతకం దక్కింది. కిరణ్ పహల్, పూవమ్మ, ప్రాచి, విత్య రామరాజ్‌లతో కూడిన భారత జట్టు అసాధారణ ప్రదర్శనతో తొలి స్థానంలో నిలిచి స్వర్ణం దక్కించుకుంది. ఆరంభం నుంచే అత్యంత నిలకడైన ఆటను కనబరిచిన భారత అథ్లెట్లు ప్రత్యర్థి ఆటగాళ్ల నుంచి ఎదురైన పోటీని తట్టుకుంటూ మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ూశ్రీంశీ =ఖుఀ - గుంటూరులో కారులో ఒక్కసారిగా మంటలు.. డయాలసిస్ చేయించుకుని వస్తున్న వ్యక్తి మృతి ూఀజవతీఱంవఎవత్ మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు ఇ-పేపర్ యాక్సెస్ వార్తాపత్రిక యాక్సెస్ అద్భుత ప్రదర్శనతో అలరించిన భారత మహిళా జట్టు 3:29.69 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరి పసిడిని కైవసం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో భారత జట్టుకు కాంస్యం లభించింది. ధరంవీర్ చౌదరి, విశాల్, మను, జయకుమార్‌లతో కూడిన భారత బృందం మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. మరోవైపు జావెలిన్ త్రోలో స్టార్ ఆటగాడు యశ్వీర్ సింగ్ రజతంతో మెరిశాడు. రోహిత్ యాదవ్‌కు కాంస్యం లభించింది. ఇక గుల్వీర్ సింగ్ ఈ క్రీడల్లో మూడో పతకాన్ని సాధించాడు. పురుషుల 5000 మీటర్ల విభాగంలో గుల్వీర్ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. దీంతో అతనికి కాంస్యం దక్కింది. జపాన్ ఆసియా క్రీడల్లో గుల్వీర్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం.

# లవ్లీనాకు పతకం ఖాయం

ఆసియా క్రీడలు -2026లో భారత స్టార్ బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ అదరగొట్టింది. మహిళల 75 కేజీల విభాగం క్వార్టర్‌ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన సియోంగ్ సుయియోన్‌ను 5-0 తేడాతో ఓడించి సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో లవ్లీనా భారత్‌కు మరో పతకాన్ని ఖాయం చేసింది. బాక్సింగ్‌లో సెమీఫైనల్‌కు చేరిన క్రీడాకారులకు కనీసం కాంస్య పతకం లభిస్తుంది. ఈ పోరులో లవ్లీనా ఆరంభం నుంచే వ్యూహాత్మకంగా ఎత్తు, రీచ్, జాబ్-క్రాస్ కాంబినేషన్స్, కౌంటర్ పంచ్‌లను సమర్థంగా ఉపయోగిస్తూ ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించింది.





# సిరీస్‌పై టీమిండియా కన్ను..

వెసిండీస్‌తో బుధవారం జరిగే రెండో వన్డేకు టీమిండియా సమరోత్సాహంతో సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి తొలి వన్డేలో శతకాలతో చెలరేగి పోయిన సంగతి తెలిసిందే. దీంతో మొదటి వన్డేలో భారత్ అలవోక విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మరింత దూకుడును ప్రదర్శించాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా ఉన్న భారత్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బ్యాటర్లు, బౌలర్లకు జట్టులో కొదవలేదు. గిల్, కోహ్లిలు మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. తొలి వన్డేలో తక్కువ స్కోరుకే వెనుదిరిగిన రోహిత్ ఈసారి భారీ ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. అతను మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాలనే పట్టుదలతో ఉన్నాడు. రోహిత్ కూడా చెలరేగితే భారత్‌కు ఎదురే ఉండదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## తత్వం' మూవీలో నటించడం లక్కీగా

# ఫీలవుతున్నా: హీరోయిన్ దష్వికా

కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శీమకుర్తి వంశీ కృష్ణ , శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 2న చిత్రం థియేటికల్ విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా సోమవారం కథానాయిక దష్విక.కె. పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

మీ నేపథ్యం? నా పేరు దష్విక.కె .నా స్వస్థలం వైజాగ్. ఇది నా తొలిసినిమా.. సినిమా హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వాలనే ప్రయత్నంలో ఉన్న టైమ్‌లో ఈ సినిమా అవకావం వచ్చింది. తత్వం.. అడిషన్స చేసి సెలక్ట్ చేశారు. గతంలో నేను హీరో విజయ్ దేవరకొండతో కలిసి ఓ వాణిజ్య ప్రకటనలో నటించాను. తత్వంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడం ఎలా అనిపిస్తుంది? ఫస్ట్ ప్రాజెక్ట్‌లోనే ఓ హీరోయిన్‌కు నటనకు స్కోప్ ఉన్న పాత్ర దొరకడం లక్కీగా ఫీలవుతున్నాను. నాకు ఈ మూవీలో కథ వినగానే ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎమోషన్ ఉన్న పాత్ర ఇది. ట్రైలర్ చూస్తే మీ పాత్రలో నెగెటివ్ షేడ్స్ కనిపిస్తున్నాయి? నా పాత్రలో గ్రే షేడ్స్ ఉంటుంది. బట్ అందరికి నచ్చే పాత్ర అది. ఇంతకు మించి ఇప్పుడు రివీల్ చేయకూడదు. తత్వం చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?





# 'రామాయణ'లో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్.

రణ్‌బీర్ కపూర్ పుట్టినరోజు సందర్భంగా 'రామాయణ' మేకర్స్ స్పెషల్ బిహైండ్ ది సీన్స్ (ఖా) గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ కనిపించడంతో పాటు.. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక పాత్ర కోసం ఆయన చేసిన ప్రిపరేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను చూపించారు. ఈ ఖా వీడియోలో దర్శకుడు నితేశ్ తివారీ మాట్లాడుతూ.. 'రామాయణం'లాంటి సినిమాకు సరైన నటుడిని ఎంపిక చేయడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ ఇతిహాసంతో కోట్లాది మంది ప్రజలకు ఉన్న విశ్వాసం, భావోద్వేగ అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీరాముడి పాత్రకు సరైన నటుడిని ఎంపిక చేయాల్సి వచ్చిందని తెలిపారు. శ్రీరాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ కూడా ఈ పాత్ర గురించి తన అనుభవాలను పంచుకున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# నెర్మట అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ్ మాస' వేడుకలు

---మునగాకు, స్థానిక ఆకుకూరలు, పండ్లతోనే సంపూర్ణ ఆరోగ్యం

--- హాజరైన సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, సూపర్వైజర్, అంగన్‌వాడీ సిబ్బంది



**అక్షరకలం – చండూరు**

జాతీయ పోషణ్ మాసంలో భాగంగా బుధవారం చండూరు మండల పరిధిలోని నెర్మట అంగన్‌వాడీ కేంద్రంలో గట్టుప్పల్ సెక్టార్ సమావేశం మరియు ప్రత్యేక పోషణ్ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి నెర్మట గ్రామ సర్పంచ్, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్వైజర్ మరియు అంగన్‌వాడీ టీచర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సాంప్రదాయ ఆహార నియమాలు ప్రకృతి ప్రసాదించిన ఆరోగ్య రహస్యాలని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సులభంగా, చవకగా లభించే మునగాకు, రకరకాల ఆకుకూరలు మరియు స్థానిక సీజనల్ పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు పోషకాహారాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని వివరించారు. పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# 55వేల కోట్ల సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి

మల్కాజిగిరి ఎంపి, బిజెపి నేత ఈటల రాజేందర్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు బకాయి ఉన్న 55 వేల కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించాలని మల్కాజిగిరి ఎంపి, బిజెపి నేత ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో జిల్లాలోని సీసీసీ కార్నర్ వద్ద నిర్వహించిన సింగరేణి ధర్నా, సింగరేణి బకాయి.. బీజేపీ లడాయి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో పాటు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సింగరేణి ప్రాంత జిల్లాల బీజేపీ అధ్యక్షులు, బీజేపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను 28 వేల కోట్ల అప్పులపాలు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని 55 వేల కోట్లకు పెంచి, సింగరేణి సంస్థ మనుగడను ప్రశ్నార్థకంగా మార్చిందని మండిపడ్డారు. రఘునాథ్ వెరబెల్లి ఎక్కడ కలిసినా సింగరేణి గురించి మాట్లాడుతారని తెలిపారు. ఒకప్పుడు సింగరేణిలో 1.16 లక్షల పర్మినెంట్ కార్మికులు ఉంటే ఇప్పుడు 39 వేల మంది మాత్రమే పర్మినెంట్ కార్మికులు ఉన్నారని, మరో 70 వేల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారని, వీరిపై ఆధారపడి వేల కుటుంబాలు బతుకుతున్నాయన్నారు. ఒకప్పుడు ధర్నా పెడితే ప్రభుత్వాలు స్పందించేవి కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వాలు స్పందించడం లేదని, సింగరేణి కార్మికులకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. 55 వేల కోట్ల రూపాయలు అసలు, వడ్డీతో సహా వెంటనే విడుదల చేయాలని, అదే విధంగా సింగరేణి కార్మికులకు అన్ని రకాల పనిముట్లు, రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జిగ్ జాగ్ రన్నింగ్ లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వరుణ్ దేశ్

**మందమర్రి, సెప్టెంబర్ 30 అక్షర కలం:**

ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ లో జిగ్ జాగ్ రన్నింగ్ స్పెషల్ కేటగిరీ విభాగంలో పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) కు చెందిన విద్యార్థి వరుణ్ దేశ్ ప్రథమ స్థానం సాధించాడు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి వరుణ్ దేశ్ ను బుధవారం పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, రానున్న కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు భీమ్ పుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనుక రవి, జి కిరణ్ లు పాల్గొన్నారు.




# కరువు విలయం.. కాంగ్రెస్ నిర్లక్ష్యం

--ఎండిన పైర్లు.. విద్యుత్, సాగు – తాగునీటి సంక్షోభం

–కర్ణాటక తరహాలో కేంద్ర బృందాన్ని రప్పించి పంట నష్టాన్ని అంచనా వేయాలి

–రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ముందస్తు ప్రణాళిక లేమి, నిర్లక్ష్య వైఖరి కారణంగానే నేడు వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం నల్గొండ జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎండిన పంట పొలాలను, బోరుబావులపై ఆధారపడి సాగుచేస్తున్న రైతుల దుస్థితిని స్వయంగా పరిశీలించారు. అనంతరం నాగార్జునసాగర్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.నల్గొండ జిల్లాలోని కనగల్, నల్గొండ రూరల్ మండలాలతో పాటు చిన్న మాదారం తదితర గ్రామాల్లో వేలాది ఎకరాల ఆయకట్టు పూర్తిగా బోరుబావులపైనే ఆధారపడి సాగవుతోందని రాంచందర్ రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 12 నుంచి 15 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అందుతున్నది గరిష్టంగా ఐదు గంటలు మాత్రమేనని రైతులు వాపోతున్నారని తెలిపారు. తీవ్రమైన ట్రిప్పింగ్‌లు, బ్రేక్‌డౌన్ల వల్ల నీరు తోడలేక కళ్లముందే పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు విద్యుత్ లేక గ్రామాల్లో ప్రజలు, చిన్నారులు తీవ్ర ఉక్కపోత, దోమలతో నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.

ఎల్–నినో ముప్పుపై ప్రణాళిక ఏది?

వరంగల్ 'రైతు డిక్లరేషన్'లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ఫసల్ బీమా యోజన కంటే మెరుగైన పథకం తెస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక కనీస బీమా రక్షణ లేకుండా మోసం చేశారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగే కాంగ్రెస్ కూడా రైతుల నోట్లో మట్టికొడుతోందన్నారు. ఎల్–నినో ప్రభావం వల్ల వర్షాభావం సంభవిస్తుందనే సంకేతాలు ముందే తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు. కర్ణాటక ప్రభుత్వం తరహాలోనే కేంద్ర ప్రభుత్వ సహాయం కోరి, వెంటనే కేంద్ర బృందాన్ని రప్పించి పంట నష్టాన్ని అంచనా వేయించాలి. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

**-- ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది..**

హైదరాబాద్‌తో పాటు ఇతర పట్టణాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి రాకుండా ఉండాలంటే ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్ల నుంచి నీటిని వెంటనే కిందకు విడుదల చేయించేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కనీసం 500 టీఎంసీలు రావాల్సి ఉండగా, గత కేసీఆర్ ప్రభుత్వం 299 టీఎంసీలకే సంతకం పెట్టి ద్రోహం చేసిందన్నారు. ఎగువన ఆల్మట్టి ఎత్తును పెంచుతుంటే గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రేక్షకపాత్ర వహించాయని మండిపడ్డారు. కేఆర్ఎంబీ అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో మన న్యాయమైన వాటాపై రాజీలేకుండా పోరాడాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీకి తెలంగాణ నికర జలాల తరలింపుపై ప్రభుత్వం వాస్తవాలు వెల్లడించాలని హెచ్చరించారు. రూ. 900 కోట్లతో నెట్టెంపాడు, డిండి, కల్వకుర్తి, ఆర్డీఎస్ (రాజోలిబండ) మరమ్మతులు పూర్తిచేస్తే ఈ నీటి కొరత ఉండేది కాదు. కమీషన్ల కోసం కాళేశ్వరంపై లక్షల కోట్లు తగలేసి చిన్న ప్రాజెక్టులను గాలికొదిలేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో పాటు ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన సూచనలు, నివేదికలను ప్రభుత్వం వెంటనే ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. సింగరేణి పాలన రాష్ట్ర ప్రభుత్వ చేతిలోనే ఉంది. కేంద్రం తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను ఉచితంగా కేటాయించినా, జెన్‌కో, డిస్కమ్‌లను సమర్థవంతంగా నిర్వహించలేక బొగ్గు కొరత నెపం మోపడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేసిన 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య.



**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

ఇల్లందు పట్టణంలోని 13వ వార్డులో అనేక సమస్యలు పేరుకుపోయాయని ఆ సమస్యలను వెంటనే నివారించి పరిష్కరించి సహకరించాలని ఇల్లందు మునిసిపల్ కమిషనర్ సందీప్ కు, ఇల్లందు మునిసిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ కు, ఇల్లందు మునిసిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజుకు పట్టణంలోని 13వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ దండు సారయ్య బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దండు సారయ్య సమస్యలను వివరిస్తూ మాట్లాడారు. ఇల్లందు పట్టణంలో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, కోతులు, వీధి కుక్కలు, సెంట్రల్ లైటింగ్, వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇల్లందు పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజలు మంచినీరు, పారిశుద్ధ్యం, కోతులు, వీధి కుక్కలు, సెంట్రల్ లైటింగ్, వీధిలైట్లకు సంబంధించిన సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపల్ పరిపాలన పరిధిలోని ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, సంబంధిత సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి పైపులైన్ల లీకేజీలు, మోటార్లు, సరఫరా వ్యవస్థలో ఉన్న సాంకేతిక సమస్యలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, నీటి సరఫరా సమయాలను కూడా క్రమబద్ధీకరించాలని తెలిపారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగు కాలువలు సక్రమంగా శుభ్రం కాకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని,పారిశుధ్య సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించి చెత్తను సకాలంలో తొలగించడం, మురుగు కాలువలను శుభ్రపరచడం, దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. పలు ప్రాంతాల్లో కోతులు ఇళ్లలోకి ప్రవేశిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని,వీధి కుక్కల బెడద కూడా పెరుగుతోందని, ఈ సమస్యలను వెంటనే తొలగించాలన్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేసి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ఇల్లందు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌లో కొన్ని లైట్లు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో రహదారి చీకటిగా మారుతున్న ప్రాంతాలు ఉన్నాయని పట్టణంలోని పలు వార్డుల్లోని అంతర్గత రోడ్ల లోవీధిలైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సెంట్రల్ లైటింగ్, వీధిలైట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయాలని,అవసరమైన చోట్ల కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని తెలిపినట్లు అన్నారు. పైన తెలిపిన సమస్యలను సంబంధిత బాధ్యులైన మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్ వెంటనే 13వ వార్డులో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన నివారించాలని తక్షణ చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ దండు సారయ్య కోరారు.

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య.

ఢిల్లీలో దళిత ఆదివాసి ఆత్మగౌరవ సమావేశంలో పాల్గొన్న ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య.



**అక్షర కలం ఇల్లెందు ప్రతినిధి :-**

న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్లోని మాలాంకర్ హాల్ లో మంగళవారం( సెప్టెంబర్ 29, 2026)న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో దళిత, ఆదివాసి ఆత్మ గౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంలోనే ఢిల్లీలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. దేశవ్యాప్తంగా దళితుల గిరిజనుల పై జరుగుతున్న వివక్ష సామాజిక అనిచేవేతకు వ్యతిరేకంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంటు రాష్ట్ర అసెంబ్లీలతో పాటు బహిరంగ వేదికలలో ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్షపై చర్చించారు వారి రాజ్యాంగ హక్కులు ఆత్మగౌరవం సామాజిక సమానత్వం కాపాడటానికి కలిసికట్టుగా పోరాడాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎంపీ మల్లు రవి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పూసపల్లి ఓసి ప్రాజెక్టును పర్యటించిన ఎఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు. వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

సింగరేణి ఇల్లందు ఏరియాలో నూతనంగా ప్రారంభం కానున్న పూసపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ను బుధవారం ఎఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పర్యటించారు. పర్యటనలో వారి వెంట సింగరేణి జెకెఓసిపి రక్షణ అధికారి ఏజీ శివ ప్రసాద్ ఉండి ఓసి పనులను పూర్తి స్థాయిలో వివరించారు. అనంతరం నూతన ఓసీ లో జరుగుతున్న అభివృద్ధి పనులు, సబ్ స్టేషన్ ఏరియా, క్రషర్లు నిర్మాణం ఏరియా,ఓసి ఓబి ప్రారంభించే స్థలం పనుల ఏర్పాట్లు ను పరిశీలించారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన గ్రామస్తులకు ర్ అండ్ ర్ ప్యాకేజీ, ఉద్యోగాలు వెంటనే అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. నూతన ఓసి లో స్థానిక నిరుద్యోగ యువతకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ"పూసపల్లి నూతన ఓసీ ఇల్లందు ఏరియా ప్రజల ఆశాకిరణమని తెలిపారు.ఈ ప్రాజెక్టును సకాలంలో ప్రారంభించి, ఇల్లందు ఏరియాను మరింత అభివృద్ధి చేయడమే,కార్మికుల సంక్షేమమే గుర్తింపు సంఘం ధ్యేయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, ఇల్లందు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, టిజేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు వి జయరాజ్, దాట్ల వేంకటేశ్వర్లు, తిలక్ నగర్ ఉప సర్పంచ్ షెక్ ఖాసీం, బాషపాక రవి, ఇబ్రహీం, సైదారెడ్డి, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండలో లారీ బోల్తా: తప్పిన ఘోర ప్రమాదం

-- డివైడర్‌ను ఢీకొట్టిన పత్తి లోడు వాహనం

-- డ్రైవర్, క్లీనర్‌కు తప్పిన ప్రాణాపాయం



**అక్షరకలం దేవరకొండ:**

నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణ పరిధిలోని జడ్చర్ల జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున భారీ రోడ్డు ప్రమాదం తప్పింది. స్థానిక పాత ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా పత్తి లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా ఆదోని నుంచి పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాకు పత్తి బెల్ల లోడుతో లారీ వెళ్తోంది. తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో దేవరకొండ వద్దకు రాగానే వేగంగా ఉన్న వాహనం అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టి రోడ్డుపై కుడివైపునకు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డివైడర్ మధ్యలో ఉన్న చెట్లు, సెంట్రల్ లైటింగ్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. ప్రమాద తీవ్రతకు లారీలోని పత్తి బెండ్ల కట్టలు రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రమాద సమయంలో డ్రైవర్ సురక్షితంగా బయటపడగా, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తెల్లవారుజామున కావడం, రహదారిపై వాహనాల రాకపోకలు, జనసంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. పగటిపూట ఈ ఘటన జరిగి ఉంటే తీవ్ర ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం



**అక్షరకలం దేవరకొండ**

క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండలో నిర్వహించిన 70వ ఎస్ జీ ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. పోటీలలో పాల్గొన్న 6 నియోజకవర్గాల క్రీడాకారులకు ఎమ్మెల్యే కుమారుడు నేనావత్ దేవరన్ నాయక్ భోజనం, విజేతలకు బహుమతులు సమకూర్చారు. దేవరకొండలో స్పోర్ట్స్ అకాడమీ, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. రూ. 9.60 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, సీఎంతో మాట్లాడి జైపాల్ రెడ్డి చదివిన చారిత్రక ప్రభుత్వ జూనియర్ కాలేజీకి రూ. 2.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాహన రిజిస్ట్రేషన్ సేవలు ఇకపై దేవరకొండలోనే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.
కార్యక్రమంలో సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-- సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్టియాన్ మావి

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని బుధవారం రోజున సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్టియాన్ మావి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వైద్య సేవలు, నిర్వహణ మరియు పరిపాలనా పనితీరును స్వయంగా సమీక్షించారు. ఈ తనిఖీలో భాగంగా సబ్ కలెక్టర్ అవుట్‌పేషెంట్ (ఓపీ ), ఎమర్జెన్సీ పేషెంట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వివిధ వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స నాణ్యతతో పాటు ఆసుపత్రిలో పంపిణీ చేస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సమీక్ష అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సబ్ కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వైద్యులు, సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని



స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని హెచ్చరించారు.

# కలెక్టర్ చర్యలపై రాజకీయ ఒత్తిళ్లు ?

--ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్ కలకలం

-- కుల సంఘాల లీడర్ల పేరుతో ఒత్తిళ్లు.!

--అన్ని హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేయాలని డిమాండ్

--విద్యార్థుల భవిష్యత్తు కంటే ఏది ముఖ్యం కాదంటున్న మేధావులు, విద్యావేత్తలు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ప్రభుత్వం ఇచ్చే నిధులతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి అందించాలనేది ఆశయం. కానీ, అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఆశయాలన్నింటినీ అభాసుపాలు చేస్తోంది. నల్లగొండలోని సాంఘిక సంక్షేమ శాఖ కాలేజ్ బాయ్స్ హాస్టల్ (ఏ ) లో వెలుగుచూసిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కఠిన చర్యలు తీసుకుంటూ గ్రేడ్ 2 వార్డెన్‌ను సస్పెండ్ చేశారు. కానీ, ఇప్పుడు ఆ వేటును ఎత్తివేసేందుకు, తప్పు చేసిన అధికారిని కాపాడేందుకు వార్డెన్ కు సంబంధించిన 'సామాజిక వర్గం' కార్డుతో అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు మొదలవ్వడం సంచలనంగా మారింది.

-- విచారణలో బట్టబయలైన అక్రమాలు..

హాస్టల్‌లో తిష్టవేసిన లోపాలు ఒక్కొక్కటిగా బయటపడటంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. మెనూ మాయం.. విద్యార్థులకు అందించాల్సిన పౌష్టికాహారం అటకెక్కింది. హాస్టల్లో ప్రదర్శించాల్సిన మెనూ బోర్డే కనిపించకుండా చేశారు.?లెక్కల్లో తేడాలు.. స్టాక్ రిజిస్టర్‌లోని నిల్వలకు,




క్షేత్రస్థాయిలో ఉన్న సరుకులకు అస్సలు సంబంధం లేదు. విద్యార్థుల హాజరు సంఖ్యలోనూ తీవ్ర వ్యత్యాసాలు వెల్లడయ్యాయి. హాస్టల్ పరిసరాలు అశుభ్రంగా మారి విద్యార్థుల ఆరోగ్యం క్షీణించే పరిస్థితి దాపురించింది. ఈ అక్రమాలపై విద్యార్థులు నేరుగా ఎస్సీ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఎస్సీ డీడీ)కి ఫిర్యాదు చేశారు. అనంతరం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ జరిపిన ఆకస్మిక తనిఖీల్లో ఈ అక్రమాలన్నీ అక్షరాలా నిజమని తేలాయి. జూలై 22, 29 తేదీల్లో ఎఎస్ డబ్ల్యు ఓ, ఆగస్టు 12న జిల్లా అధికారి మెమోలు జారీ చేసినప్పటికీ వార్డెన్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. పైగా ఇచ్చిన మెమోలకు సరైన సంజాయిషీ (వివరణ) కూడా ఇవ్వకపోవడంతో కలెక్టర్ చంద్రశేఖర్ సదరు వార్డెన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు (రూ/261/2026-1) జారీ చేశారు.

-లీడర్ల ఒత్తిళ్లు...

కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఇప్పుడు కొత్త వివాదం మొదలైంది. తప్పు నిరూపితమై సస్పెన్షన్‌కు గురైన వార్డెన్‌కు మద్దతుగా వార్డెన్ సామాజిక వర్గానికి చెందిన నాయకులు రంగంలోకి దిగారు. ఎస్సీ డీడీ కార్యాలయంపై, అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మిగతా హాస్టళ్లలో వార్డెన్లు సరిగా పనిచేయనప్పుడు కేవలం ఈ ఒక్క వార్డెన్‌పైనే ఎందుకు చర్యలు తీసుకున్నారు?" అంటూ విచిత్రమైన వాదనలు తెరపైకి తెస్తున్నారు. వెంటనే సస్పెన్షన్ వేటును రద్దు చేసి, వార్డెన్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విధి నిర్వహణలో ఉన్న అధికారులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

**జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి..**

ఒక అధికారి అక్రమాలకు పాల్పడితే, వేరొకరిని చూపిస్తూ తప్పించుకోవాలని చూడడం విద్యావ్యవస్థకే ముప్పు అని మేధావులు, విద్యావేత్తలు మండిపడుతున్నారు. ?"విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం కంటే ఏ నాయకుడి ఒత్తిళ్లు ఎక్కువ కాదు. కుల రాజకీయాలకు లొంగకుండా కలెక్టర్ ఇదే కఠిన వైఖరిని కొనసాగించాలి. నిజంగానే ఇతర హాస్టళ్లలోనూ ఇలాంటి లోపాలు ఉంటే, జిల్లావ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాధ్యులైన ప్రతీ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి అధికారులపై వస్తున్న ఈ కుల రాజకీయాల ఒత్తిడిని జిల్లా యంత్రాంగం ఎలా తిప్పికొడుతుందో, విద్యార్థుల వైపే నిలబడుతుందో లేదో వేచి చూడాలి.

# రైలు ప్రమాదంలో చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి

-- దయ్యాల నరసింహ

**అక్షరకలం బిబినగర్**

రైలు ప్రమాదంలో గొర్రెలను కోల్పోయిన గొర్ల కాపరి బాలబోయిన కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు.



బుధవారం బీబీనగర్ మండలం కొండమడుగు మెట్ వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోచంపల్లి మండలం అలీనగర్‌కు చెందిన కిష్టయ్య జీవనోపాధి కోసం మేత కొరకు గొర్రెలను బీబీనగర్‌కు తోలుకొచ్చారని తెలిపారు. ప్రమాదవశాత్తు 400 గొర్రెలు రైలు కింద పడి చనిపోవడంతో కిష్టయ్య రూ. 50 లక్షల వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన గొర్రెలకు వెంటనే ఇన్సూరెన్స్ వర్తింపజేసి, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా, మండల నాయకులు బుడమ శ్రీశైలం, సత్యనారాయణ, జహంగీర్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన జీవనం

గొట్టిపర్తిలో పోషణ మాస వారోత్సవాలు

**తుంగతుర్తి సెప్టెంబర్ 30 ( అక్షర కలం )**

తుంగతుర్తిమండలం గొట్టిపర్తిగ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాస వారోత్సవాలను నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కాకురానికి సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, అంగన్వాడి సూపర్వైజర్ ప్రమీల పాల్గొని చిన్నారులకు ముందుగా అక్షరభ్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పెరటి తోటలను ఏర్పాటు చేసుకుని ఇంటి వద్దే కూరగాయలు పండించుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు ఖర్చును కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. కూరగాయల్లో లభించే సూక్ష్మ పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో అవసరమని వివరించారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు సాధారణం కంటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తగిన మోతాదులో తీసుకోవాలని, తద్వారా తల్లితో పాటు శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రజిత, లీల , బేగం, శాంతి, ఏఎన్ఎం స్వాతి, ఆశ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, తదితరుపాల్గొన్నారు.

# ఉడుతలపల్లి శివారులో బైక్ మెకానిక్ అనుమానాస్పద మృతి

--?గడ్డి పొదల్లో శవమై తేలిన శ్రీనివాస్

--ప్రమాదమా.. హత్యా? అనేక కోణాల్లో పోలీసుల దర్యాప్తు

**అక్షరకలం - చండూరు**

చండూరు మండలం ఉడుతలపల్లి గ్రామ శివారులో ఓ వ్యక్తి అనుమానాస్పద రీతిలో శవమై కనిపించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బుధవారం ఉదయం రోడ్డు పక్కన ఉన్న గడ్డి పొదల్లో మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే చండూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శవాన్ని కనగల్ మండలం పోనుగోడు గ్రామానికి చెందిన బండమీది శ్రీను (47) గా గుర్తించారు. మృతుడు కురంపల్లి గ్రామంలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది. మంగళవారం రాత్రి శ్రీను ఏదైనా రోడ్డు ప్రమాదానికి గురై ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, మృతదేహం లభించిన తీరు మరియు అక్కడి





పరిస్థితులు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. దీంతో ఇది ప్రమాదమా లేదా ఏదైనా హత్య కోణం ఉందా అనే దిశగా పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీమ్‌ను కూడా రంగంలోకి దించారు. శ్రీను మృతికి గల అసలు కారణాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే స్పష్టమవుతాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న చండూరు పోలీసులు అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరుపుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా సంతోష్ కుమార్ నియామకం

**అక్షర కలం, చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కడిలబావి తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా కాట్రోత్ సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా నియమితులయ్యారని సర్పంచ్ కాట్రోత్ సాగర్ తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాట్రోత్ సంతోష్ కుమార్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాలువాక సన్మానించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ రాచకొండ సర్పంచ్ కాట్రోత్ సాగర్, ప్రస్తుత సర్పంచ్ కాట్రోత్



లక్ష్మి పలువురు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో పార్టీని మరింత పటిష్టం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం

**చిట్యాల, సెప్టెంబర్ 30 (అక్షర కలం)**

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా చిట్యాల పురపాలక కార్యాలయంలో బుధవారం పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై పలు సూచనలు అందించారు. అనంతరం పారిశుద్ధ్య సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు సిబ్బందిని పురపాలక అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. సన్మానం పొందిన వారిలో ధనలక్ష్మి (స్వీపర్), ఆర్. అండాలు (స్వీపర్), ఆర్. నర్సింహ (డ్రైవర్), జే. నర్సింహ (డ్రైవర్) ఉన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండె బోయిని శ్రీలక్ష్మి సైదులు, కమిషనర్ గురులింగం, కౌన్సిలర్లు సందీప రాంరెడ్డి, కోనేటి ఎల్లయ్య, షబానా అజీమ్, గాలి యాదమ్మ లింగయ్య, ఏర్పుల పరమేశ్, కోఆప్షన్ సభ్యులు



సత్తయ్య, ఇమ్రాన్, షహజాది ఇబ్రహీం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్తో పాటు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ





కరీంనగర్, సెప్టెంబర్ 30 (అక్షర కలం): కరీంనగర్ జిల్లాలో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. సుమారు రూ.51 కోట్ల వ్యయంతో పాత కలెక్టరేట్ ప్రాంగణంలోని 26.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ సముదాయాన్ని నిర్మించారు. మూడు అంతస్తులతో నిర్మించిన భవనంలో వివిధ ప్రభుత్వ శాఖల కోసం 34 పెద్ద హాల్స్, మంత్రులు, కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ప్రత్యేక ఛాంబర్లు, సమావేశాల కోసం కాన్ఫరెన్స్ హాల్స్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్‌లో కరీంనగర్‌కు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

**విద్యుత్ అంతరాయాలను నిరసిస్తూ బీజేపీ ధర్నా**



**ఇల్లందకుంట, సెప్టెంబర్30 ( అక్షర కలం ):**

ఇల్లందకుంటమండలంలోని రైతులకు సకాలంలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ ఇల్లందకుంట మండల బీజేపీ ఆధ్వర్యంలో జమ్మికుంట కొత్తపల్లి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో అనంతరం విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ తక్కువ వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తుపాకుల సతీష్, మండల వైస్ ప్రెసిడెంట్ చింతల ఐలయ్య, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గుడికందుల పావని, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్, తిప్పరబోయిన సమ్మయ్య, ఇంగ్లే రమేష్, ఆళ్ల గోపాల్‌రెడ్డి, చిలుక రమేష్, కోడం భరత్‌తో పాటు రైతులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘానికి బకాయిలు చెల్లించాలి



**రాయికల్ సెప్టెంబర్ 30(అక్షర కలం):**

రాయికల్ సహకార సంఘానికి మున్సిపాలిటీ నుంచి బకాయి ఉన్న రూ.12 లక్షలకు పైగా నిధులను వీలైనంత త్వరగా చెల్లించాలని కోరుతూ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, పలువురు రైతులు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సహకార సంఘానికి రావాల్సిన రూ.12 లక్షలకు పైగా బకాయిలను వెంటనే చెల్లించాలని వారు కమిషనర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ మనోహర్ గౌడ్.. కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి, అందుబాటులో ఉన్న నిధుల లభ్యత మేరకు ప్రతినెలా కొంత మొత్తాన్ని చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయికల్ సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవికుమార్, రైతులు పడగల రవీందర్‌రెడ్డి, కురుమ మల్లారెడ్డి, కొయ్యేడి మైపాల్, జిల్లాల సుధాకర్, బేతి సత్యం, ముత్యంరెడ్డి రాము పాల్గొన్నారు.

## సెక్టార్ స్థాయిలో ఘనంగా పోషణ మాసం వేడుకలు



**రాయికల్ సెప్టెంబర్ 30(అక్షర కలం):**

పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసీడీఎస్ సీడీపీఓ జయప్రద సూచించారు. రాయికల్ మండలం ఇటిక్యాల్ సెక్టార్ పరిధిలోని కట్కాపూర్ గ్రామంలోని కట్కాపూర్-2 అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ స్థాయిలో పోషణ మాసం వేడుకలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి, ఐసీడీఎస్ సీడీపీఓ జయప్రద, సూపర్‌వైజర్ అనుహ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో అన్ని రకాల పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తృణధాన్యాల వినియోగం, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఎదుగుదలకు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజశ్రీ, అంగన్వాడీ టీచర్లు రాధ, సంధ్య, నాగరత్న, సెక్టార్ స్థాయి అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు

**గద్వాల టౌన్ అక్షరకలం:**



జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన తైక్వాండో క్రీడాకారులు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరగనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రంతో పాటు గద్వాల నియోజకవర్గానికి, తల్లిదండ్రులకు, కోచ్‌లకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ తైక్వాండో సెక్రటరీ మాస్టర్ కే. శ్రీహరి, మాజీ డీవైఎస్ఓ కృష్ణయ్య, సీనియర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టెక్నికల్ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి, రామాంజనేయులు, రామేశ్వరి, టీం మేనేజర్ హరికృష్ణ, టీం కోచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో ట్రస్ట్ సభ్యుల తీరుపై విమర్శలు

**దర్శనాలపై ఆంక్షలు..**

**మీడియాపై దురుసు ప్రవర్తన**

**ఆలయ నిర్వహణను ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తేవాలని భక్తుల డిమాండ్**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రేజింతల్ గ్రామంలోని సిద్ధివినాయక ఆలయ నిర్వహణపై భక్తులు, స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తమ నిర్ణయాలనే అమలు చేయాలని పట్టుబడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దర్శనం విషయంలోనూ భక్తులకు పలు ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఆలయానికి సంబంధించిన అంశాలపై వివరాలు తెలుసుకునేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధుల పట్ల ట్రస్ట్ సభ్యులు దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఆలయ ఆదాయ, వ్యయాలు, టెండర్ల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని భక్తులు కోరుతున్నారు. ప్రత్యేకంగా కొబ్బరికాయల టెండర్ ఎంత మొత్తానికి ఇచ్చారు? భక్తుల నుంచి కొబ్బరికాయకు రూ.50 వసూలు చేయడానికి కారణమేంటి? వాహనాల పార్కింగ్ ద్వారా వచ్చే ఆదాయం ఎంత? తదితర వివరాలను బహిర్గతం చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయానికి వచ్చే ఆదాయం ఎలా ఖర్చు చేస్తున్నారనే దానిపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.



**మూడు రాష్ట్రాల నుంచి భక్తులు**

సిద్ధివినాయక ఆలయానికి తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని భక్తులు అభిప్రాయపడుతున్నారు. ఆలయంలో రాజకీయ జోక్యం తగ్గించి, దేవాదాయ శాఖ (ఎండోమెంట్) పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్వహించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఆలయ ఆదాయాలు, టెండర్లు, పార్కింగ్ వసూళ్లు, దర్శన విధానంపై అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

## గద్వాలలో బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల చేరికలు

**గద్వాల టౌన్ అక్షరకలం:**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేరారు. కేటీదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. రాఘవేంద్ర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, అల్లాపాడు ప్రతాప్, చక్రీధర్ రెడ్డి, మోనేష్ మరోజు, వెంకటేష్ నాయుడు, డ్యామ్ శ్రీను, గోవిందు, మద్దిలేటి, శ్రీనివాసులు, ప్రహ్లాద్, వీరేష్, రాము, నరసింహులు, మోహన్, ప్రభాకర్, జగదీష్, తిమ్మప్ప, మహేష్, రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులు క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి.

**ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రోత్సాహం అవసరం.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జోగుళాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తే అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణిస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ఇండోర్ మైదానంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు పెన్షన్లు అందజేసేందుకు గత వారం మానసిక సమస్యలు ఉన్న చిన్నారులకు గద్వాలలో ప్రత్యేక సదరం శిబిరాన్ని నిర్వహించినట్లు గుర్తు చేశారు. దివ్యాంగులు చదువుతోపాటు ఇష్టమైన ఆటల్లో రాణిస్తే ఉల్లాసంగా, ఆనందంగా ఉంటారన్నారు. శారీరక ఆరోగ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. దివ్యాంగులు తాము ఎంచుకున్న క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చాటితే పారా ఒలంపిక్స్ వరకు వెళ్లి పతకాలు సాధించే అవకాశం ఉందన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను అభినందిస్తూ పోటీలు విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు చత్రపతి శివాజీ చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్ క్యారమ్స్, పరుగు పోటీలను ప్రారంభించి చిన్నారులను ప్రోత్సహించారు. ఆయా క్రీడల్లో విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ స్టేడియంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేడియం ప్రహరీపై పెయింటింగ్స్ పనులు ముమ్మరం చేయాలన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులో సింథటిక్ మ్యాట్, ఇతర పనులు పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రస్తుత పనులు పూర్తి చేస్తే ఇంకా అవసరమైన పనులను కూడా చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారి కర్రెప్ప, స్టేడియం ఇన్చార్జి బషీర్, శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో అక్టోబర్ 1 నుంచి పోలీస్ యాక్ట్ అమలు.....

**- ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి......**

**- ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు.....**

**- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....**

**మెదక్, సెప్టెంబర్ 30(అక్షర కలం)**

మెదక్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని 30, 30(ఎ) సెక్షన్లు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ నిబంధనలు అమలులో ఉన్న సమయంలో పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల సాధారణ రాకపోకలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలకు అనుమతి ఉండదన్నారు. అదేవిధంగా ప్రజాల, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, అశాంతికి కారణమయ్యే చర్యలకు పాల్పడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీస్ యాక్ట్ నిబంధనలను పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955